
# భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రులు



పటాన్‌చెరులో అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 19 : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని మహంకాళి ఆలయంలో, నందిగామ గ్రామంలో ఏర్పాటు చేసిన దేవి మండపాలను ఎమ్మెల్యే దర్శించుకొని మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శరన్నవరాత్రి ఉత్సవ కమిటీలు ఎమ్మెల్యేను సత్కరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మొక్కుకున్నానని చెప్పారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సఫానదేవ్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**లలితాదేవి అలంకరణలో**

గుమ్మడిదల, అక్టోబర్ 19: దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా భద్రకాళీమాత లలితాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారికి అర్చకులు కుంకుమార్చన చేశారు. గుమ్మడిదల దుర్గామాత ఆలయంలో, కానుకుంటలో సప్త మాత్రిక సహిత మహంకాళి ఆలయంలో, దోమడుగు దుర్గామాత మండపంలో ఉత్సాలు వైభవంగా కొనసాగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కుంకుమార్చన,హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**చండీ అలంకారంలో అమ్మవారు**


జిన్నారం(బొల్లారం), అక్టోబర్ 19 : మండలంలోని బొల్లారంలోని వివిధ గ్రామాలు, కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో అమ్మవారికి పూజలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బొల్లారం మున్సిపాలిటీ కేబీఆర్ కాలనీలోని భవానీ శంకర ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత గురువారం చండీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వైఎస్సార్ కాలనీలో ప్రతిష్టించిన మండపంలో కాలనీ వెల్ఫేర్ సభ్యుడు విట్టల్‌చారి, కాలనీవాసులు చండీ హోమంలో పాల్గొన్నారు. హోమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణిబాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొల నుబాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రులు**

అమీన్‌పూర్, అక్టోబర్ 19: మండలంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండలంలో ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు పూజలు చేస్తున్నారు. బీరంగూడ గుట్టపై ఉన్న భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయంలో అమ్మవారు చండీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రీన్ ఫీల్డ్ కాలనీలో ఉన్న శివ ఆంజనేయస్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు.



రామచంద్రాపురం : మల్లికార్జున నగర్‌కాలనీలో మహాచండి అవతారంలో



జిన్నారం (బొల్లారం): చండీ రూపంలో కేబీఆర్ కాలనీలో అమ్మవారు



గుమ్మడిదల : బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో లలితాదేవి అలంకరణలో

## బీఆర్ఎస్‌కు మద్దుతు తెలుపుతున్న గ్రామాలు

గుమ్మడిదల, అక్టోబర్19: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి పలు గ్రామాల ప్రజలు హామీ ఇస్తున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే స్థానాన్ని మూడోసారి హ్యాట్రిక్ విజయానందించి మహిపాల్‌రెడ్డిని గెలిపించుకుంటామని హామీలు ఇస్తున్నారు. గురువారం జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశాలను నిర్వహించారు. ఇందులో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ అభిమానులు పాల్గొని బీఆర్ఎస్‌కు మద్దుతు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, సైనికుల వలే పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు.



వీరన్నగూడెంలో బూత్‌స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు

## నాలుగో రోజు ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతం

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 19: ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ కోర్సుల సప్లిమెంటరీ థియరీ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12వరకు జరిగిన ఇంటర్మీడియట్ చరిత్ర, ఎస్ఎస్సీ సైన్స్‌అండ్‌టెక్నాలజీ, మధ్యాహ్నం జరిగిన ఇంటర్మీడియట్ ఫిజిక్స్, ఎస్ఎస్సీ హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షల కమిటీ ఆయా పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

## ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 19: దివ్యాంగులు, 80ఏండ్ల పైబడిన వ యోవృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు వేసేందుకు భారత ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి గురువారం తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసే సదుపాయం కల్పిస్తారన్నారు. ఇందుకోసం దివ్యాంగులు, 80ఏండ్ల పైబడిన వారు ఫారం–12డీ పూర్తి చేసి సంబంధిత ధ్రువపత్రాలతో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని సూచించారు. వివరాలకు సమీప బూత్‌స్థాయి అధికారిని సంప్రదించాలన్నారు. దివ్యాంగులు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గజవాహన సేవలో కల్యాణ వేంకటేశ్వరుడు

గుమ్మడిదల, అక్టోబర్19: శ్రీవారి బ్రహ్మోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. గుమ్మడిదలలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు గజవాహన సేవలో దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు కుంకుమార్చన నిర్వహించారు. శ్రీవారికి ఆలయ వంశపారంపర్యకులు నర్సింహాచార్యులు అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



గజవాహన సేవలో దర్శనమిస్తున్న శ్రీవారు

## నేడు సోషల్ మీడియా నాయకుల సమావేశం

జిన్నారం, అక్టోబర్ 19: బీఆర్ఎస్ యువత, విద్యార్థి, సోషల్ మీడియా మండలస్థాయి సమావేశాన్ని శుక్రవారం ఊట్ల ఎన్ఆర్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యువజన విభాగం అధ్యక్షుడు ఆది రామకృష్ణ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. గురువారం ఎన్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండలస్థాయి యువత, విద్యార్థి, సోషల్ మీడియా విభాగం నాయకులు సమావేశమై శుక్రవారం నిర్వహించే సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరవుతారన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకోండి

### మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఫైర్

అమీన్‌పూర్, అక్టోబర్ 19 : బీరంగూడలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ భూములకు సంబంధించి నిరాధార ఆరోపణలు చేయడం మాజీఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ స్థాయికి తగదని, గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని, ఆలయానికి సంబంధించిన భూములు అన్నింటినీ సర్వేచేయించి ప్రహరీ నిర్మిస్తున్నామన్నారు. దీంతో పాటు అన్ని కుల సంఘాల విజ్ఞప్తి మేరకు గుట్టపై స్థలాలు కేటాయించి ఫంక్షన్ హాళ్లను నిర్మించే గురుతర బాధ్యత ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వస్తున్నాయని ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ నిరాధార ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడడటం సిగ్గు చేటన్నారు. ప్రజల అభిమానాన్ని పొందాలంటే ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఇదే వైఖరిని కొనసాగిస్తే ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

## శాండ్విక్ ఎన్నికల్లో సీఐటీయూ విజయం

పటాన్‌చెరు, అక్టోబర్ 19 : ముత్తంగి గ్రామంలోని శాండ్విక్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ విజయం సాధించింది. గురువారం హెచ్ఎంఎస్, సీఐటీయూ సంఘాల మధ్య ఎన్నికలు జరిగాయి. కార్మికులకు 194ఓట్లు ఉండగా వీటిలో 192 పోలింగ్ అయ్యాయి. అందులో 149ఓట్లు సీఐటీయూకు పడ్డాయి. హెచ్ఎంఎస్‌కు 43ఓట్లు వచ్చాయి. 106ఓట్ల మెజార్టీతో సీఐటీయూ విజయం సాధించింది. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు, శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చుక్కరాములు ఈ పరిశ్రమలో అపజయం లేకుండా వరుసగా యూనియన్ అధ్యక్షుడిగా గెలుస్తున్నారు. ఈ సందర్భంగా చుక్కరాములును కార్మికుల ఘనంగా సత్కరించి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE : AT SANGAREDDY.**
**I.A.No. 1734 of 2019**
**IN**
**O.S.No. 320 of 2007**

**Between:**
Mohd. Samiuddin ...Petitioner/Plaintiff
AND
Smt. Shareefa Bee and others ...Respondents/Defendants

To
1. Smt. Shareefa Bee, W/o. Late Abdul Razzak, Age: 70 years, Occ: Household, R/o. H.No: 6-4-117, Nalsabgadda, Sangareddy Town & District. (R-1)
2. Naheeda Begum, D/o. Mohd. Ghouse, Age: 35 years, Occ: Household, R/o. H.No. 5-8-124/29, Narayanreddy Colony, Sangareddy Town & District. (R-6)

...Respondents/Defendants No. 1 & 6

**NOTICE**

Take notice that, the petitioner/plaintiff has filed the above petition vide I.A.No.1734/2019 in O.S.No. 320/2007 against the respondents/defendants and the same is stands posted to 03-11-2023 at 10:30 a.m., for your appearance before the Hon'ble Principal Junior Civil Judge at Sangareddy either in person or through an advocate. In default of your appearance on that day the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
Sd/- **P. BAPU REDDY**
Advocate, Sangareddy.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD**
**O.S. No. 202 OF 2019**

**Between:-**
Smt. Abeda Bee ...Plaintiff
AND
Ghudu Sha & Others ...Defendants

To,
Khurshed Sha S/o Deewan Sha, Age about 50 years, Occ: Agriculture, R/o. Mogudampally village & mandal, Sangareddy district, T.S.

Whereas the above-named plaintiff have filed the above Suit aganist you and other defendants for Partition and Separate Possession.

You are hereby ordered to appear in the above-named court in person or through Advocate on 02-11-2023 at 10:30 A.M. failing which the matter will be decided on merits.

**//By order of the court//**
**Sd/- Sri. Ashok Patil, Jagadish**
Advocates
# H.No:2-1-171, N.G.O'S Colony, Zaheerabad, Dist Sangareddy.
Place: Zaheerabad,
Date: 19-10-2023